DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS
(Approved by AICTE & Permanently Affiliated to JNTUK, Kakinada)
Kanchikacherla - 521180, NTR Dist., A.P., India
Phones : 08678 - 273535 / 94914 57799 / 73826 16824
E mail: office@mictech.ac.in, Website: www.mictech.edu.in

Accredited by NAAC With Grade A+
ISO 9001:2015 Certified Institute

# ప్రెస్ నోట్

**తేదీ:** 28.02.2026

## <u>మిక్ కళాశాలలో ఘనంగా "మిక్ ఫెస్ట్ – 2K26"</u>

కంచికచర్ల, మిక్ కళాశాలలో **"మిక్ ఫెస్ట్ – 2K26"** కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత, సాంస్కృతిక ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ ఫెస్ట్‌లో శాస్త్రీయ నృత్యాలు, రెట్రో నృత్యాలు, సమూహ నృత్య ప్రదర్శనలు, మార్షల్ ఆర్ట్స్, ర్యాంప్ వాక్, డాక్యుమెంటరీ చిత్రాలు, లఘు చిత్రాలు వంటి కార్యక్రమాలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగంలో ఉత్తమంగా విద్యనభ్యసించిన విద్యార్థులను అభినందించి, వారికి మెరిట్ సర్టిఫికెట్లు (ప్రశంసా పత్రాలు) మరియు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు సమన్వయం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రోత్సాహక చర్యలు విద్యార్థుల్లో చదువు పట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగ రావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎమ్. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, మిక్ ఫెస్ట్ కోఆర్డినేటర్స్ సి.హెచ్. విజయ్ కుమార్, డా. డి. ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

28/02/2026

(డా. టి. వంశీ కిరణ్)
ప్రిన్సిపాల్

DVR & Dr. HS MIC COLLEGE OF TECHNOLOGY
Kanchikacherla
Pin:521180
Ph:273535

Principal
DVR & Dr. HS MIC College of Technology
Kanchikacherla, NTR District

**Contact:**
T Jayasree
95538 19457




Technology